
News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 04 | సంచిక :323 | ఖమ్మం | శనివారం జనవరి 3, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## మెక్సికోలో భూకంపం

- రిక్టర్ స్కేల్‌పై 6.3 గా నమోదైనట్లు పేర్కొన్న జీఎఫ్‌జెడ్
- దక్షిణ మెక్సికోలోని గెరెరో రాష్ట్రంలో భూ ప్రకంపనలు
- రాజధాని సిటీలో ఎలాంటి నష్టం జరగలేదన్న మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్

మెక్సికోలో నిన్న ఉదయం భారీ భూకంపం సంభవించింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైనట్లు జర్మన్ రీసెర్చ్ సెంటర్ ఫర్ జియోసైన్సెస్ (జీఎఫ్‌జడ్) తెలిపింది. దక్షిణ మెక్సికోలోని గెరెరో రాష్ట్రంలో

వివరాలు 2లో..

## చేతులు కట్టుకుని కూర్చోం.. ప్రతిస్పందన భయంకరంగా ఉంటది

### ట్రంప్ వ్యాఖ్యలకు ఇరాన్ కౌంటర్




టెహ్రాన్: శాంతియుత నిరసనకారులను కాల్చి చంపితే మేం రంగంలోకి దిగుతామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన హెచ్చరికలకు ఇరాన్ ధీటుగా స్పందించింది. అమెరికా దాడులు చేస్తే మేం చేతులు కట్టుకుని కూర్చోమని.. ప్రతిస్పందన ఊహించని రీతిలో భయంకరంగా ఉంటుందని కౌంటర్ ఇచ్చింది. ఈ మేరకు ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ సలహాదారుడు అలీ షంఖానీ మాట్లాడుతూ.. ఇరాన్ అంతర్గత వ్యవహారాల్లో అమెరికా జోక్యం చేసుకోవద్దన్నారు. ఏ సాకుతోనైనా

వివరాలు 2లో..

# కడుపులో విషం.. లొల్లి

## కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్



- మూసీ ప్రక్షాళన చర్చ సందర్భంగా అసెంబ్లీలో డైలాగ్ వార్
- కాలి బూడిదయ్యేలాగా ప్రతిపక్షాలు విషపు కండ్లతో చూస్తున్నాయన్న రేవంత్
- మూసీ కంటే ముఖ్యమంత్రి మాటల కంపే ఎక్కువన్న హరీశ్ రావు
- సీఎంను విమర్శిస్తే మైక్ ఇవ్వసంటూ స్పీకర్ లొల్లి
- ఎవర్ని వ్యక్తిగతంగా విమర్శించలే: శ్రీధరాబాబు

మూసీ ప్రక్షాళన చర్చ సందర్భంగా అసెంబ్లీలో కాంగ్రెస్, బీఆర్ఎస్ సభ్యుల మధ్య డైలాగ్ వార్ నడిచింది..అసలేం జరిగిందంటే.. మూసీలో కాలుష్యం కంటే కొంతమంది కడుపులో విషమే ఎక్కవని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం తెలిపారు. కడుపులో విషం అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అభ్యంతరం తెలిపారు. కడుపులో విషమని బీఆర్ఎస్ నేతలను తిట్టడమేంటని ప్రశ్నించారు. వెంటనే కల్గజేసుకున్న మంత్రి శ్రీధర్ బాబు..సీఎం ఎవర్ని వ్యక్తిగతంగా విమర్శించలేదన్నారు. అనంతరం మాట్లాడిన హరీశ్ రావు.. మూసీ కంటే ముఖ్యమంత్రి మాటల కంపే ఎక్కువని వ్యాఖ్యానించారు. సభలో తమ క్కులను కాలరాస్తున్నారని అన్నారు. సభలో కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదా అని ప్రశ్నించారు.అయితే సీఎంపై హరీశ్ చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ రావు డిమాండ్ చేశారు. లేదంటే రికార్డులను తొలగించాలన్నారు. సీఎం అంటే హరీశ్ రావుకు ఎందుకంత కడుపు మంట అని ప్రశ్నించారు. అనంతరం రైతుల యూరియా సమస్యపై బీఆర్ఎస్ ఇచ్చిన వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు స్పీకర్. దీంతో బీఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు.

తెలంగాణ, ఏపీ జలవివాదాలపై

## కొత్త కమిటీ




- ఏపీ, తెలంగాణ మధ్య నదీ జలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కమిటీ
- సీడబ్ల్యూసీ ఛైర్మన్ నేతృత్వంలో పనిచేయనున్న నిపుణుల బృందం
- గతేడాది జరిగిన అపెక్స్ కౌన్సిల్ సమావేశంలో దీనిపై నిర్ణయం
- కృష్ణా జల వివాదాల ట్రైబ్యునల్-2 గడువును పొడిగించిన కేంద్రం
- పెండింగ్ ప్రాజెక్టులు, నీటి పంపిణీపై కమిటీ సమగ్ర అధ్యయనం

తెలుగు రాష్ట్రాల మధ్య నదీజలాల వివాదాల పరిష్కారానికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది.కేంద్ర జలసంఘం చైర్మన్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో రెండు రాష్ట్రాల జలవనరులశాఖ ఉన్నతాధికారులతో పాటు కమిటీలో కృష్ణా, గోదావరి బోర్డుల చైర్మన్లు సభ్యులుగా ఉన్నారు. ఏపీ, తెలంగాణ నుంచి నలుగురు అధికారుల చొప్పున కమిటీలో చోటు కల్పించింది. ఈ కమిటీలో తెలంగాణ నుంచి జలవనరుల శాఖ సలహాదారు, ఇరిగేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ సెక్రటరీ, ఇంజనీర్-ఇన్-చీఫ్ సభ్యులుగా ఉండగా.. ఆంధ్రప్రదేశ్ నుంచి జలవనరుల శాఖ స్పెషల్ సెక్రటరీ, జలవనరుల శాఖ సలహాదారు, ఇంజనీర్ ఇన్ చీఫ్ (ఇరిగేషన్), చీఫ్ ఇంజనీర్ సభ్యులుగా ఉన్నారు. సహకార సమాఖ్య విధానంతో గత 11 ఏళ్లుగా తెలుగు రాష్ట్రాల మధ్య నెలకొన్న జలవివాదాల పరిష్కారానికి ఈ కమిటీ పలు సూచనలు చేయనుంది. ఇందుకోసం ప్రత్యేకమైన వేదికలను ఏర్పాటుచేసి సమన్వయంతో సమస్యల పరిష్కారానికి బాటలు వేయనుంది. కేంద్ర జలశక్తి శాఖ

వివరాలు 2లో..

ఈ అసెంబ్లీ సమావేశాలు మొత్తానికి

## బహిష్కరిస్తున్నాం



- రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా ఈ నిర్ణయం: హరీశ్ రావు
- అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించాలని నిర్ణయించినట్లు వెల్లడి
- బీఏసీలో తీసుకున్న నిర్ణయాలకు విరుద్ధంగా సభను నిర్వహిస్తున్నారని విమర్శ
- ముఖ్యమంత్రిని విమర్శించవద్దని చెప్పడమేమిటని స్పీకర్‌పై ఆగ్రహ

ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకూడదని నిర్ణయించినట్లు ప్రకటించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు. రేపటి సభకు కూడా బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎవరూ హాజరుకావొద్దని నిర్ణయించినట్లు వెల్లడించారాయన. మూసీ రివర్ డెవలప్ మెంట్ అంశంపై సభలో జరిగిన చర్చ తర్వాత.. వాకౌట్ చేశారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు.సభను వాకౌట్ చేసి బయటకు వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మీడియాతో మాట్లాడారు. సభలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు హరీశ్ రావు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడిన తర్వాత.. మైక్ ఇవ్వమని కోరినా.. స్పీకర్ ఇవ్వలేదని.. మా పార్టీ వాయిస్ వినిపించే అవకాశం లేనందుకు వాకౌట్ చేశామని చెప్పిన హరీశ్ రావు.. ఈ శీతాకాల సమావేశాల్లోనూ.. మిగతా రోజుల్లో జరిగే సభకు హాజరుకాకూడని నిర్ణయించినట్లు వెల్లడించారు హరీశ్ రావు.అసెంబ్లీ నుంచి బైకాట్ చేసిన బీఆర్ఎస్ గన్ పార్క్ లోని అమరవీరుల స్మారక స్థూపం

వివరాలు 2లో..

మావోల హిట్‌లిస్ట్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేత..

## వదిలిపెట్టబోమని హెచ్చరిక

- హిడ్మాను వైద్యం పేరుతో నమ్మించి శత్రువులకు పట్టించారని మావోయిస్టు పార్టీ వెల్లడి
- చర్లకు చెందిన ఓ కాంగ్రెస్ కీలక నేత, ఒక కాంట్రాక్టర్ ఈ కుట్రలో భాగస్వాములుగా గుర్తించామని ప్రకటన
- కుట్రకు సంబంధించిన వాయిస్ రికార్డులు, ఇతర ఆధారాలు తమ వద్ద ఉన్నాయన్న పార్టీ
- మోసం చేసిన వారిని వదిలిపెట్టబోమని, ఇప్పటికే ఒక కాంట్రాక్టర్‌ను అంతమొందించామని హెచ్చరిక

మావోయిస్టు పార్టీ అగ్రనేత మాద్వి హిడ్మా మృతి వెనుక ఉన్న కుట్రదారులను తాము గుర్తించినట్టు ఆ పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు భద్రాద్రి కొత్తగూడెం - అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీ శుక్రవారం 'విప్లవ' పేరుతో ఒక బహిరంగ లేఖను విడుదల చేసింది. అనారోగ్యంతో ఉన్న హిడ్మా, రాజితో పాటు మరికొంత మంది సభ్యులకు వైద్యం చేయిస్తానని నమ్మించి, ఒక కాంట్రాక్టర్ తమను మోసం చేశాడని మావోయిస్టులు ఆరోపించారు. ఈ కుట్రలో భద్రాద్రి జిల్లా చర్ల ప్రాంతానికి చెందిన ఒక ముఖ్య కాంగ్రెస్ నాయకుడి పాత్ర కీలకమని పార్టీ లేఖలో



వివరాలు 2లో..

కేసీఆర్ సభకు రాకపోతే

## బీఆర్ఎస్ పార్టీకి నష్టం



- కేసీఆర్, హరీశ్ రావులపై కవిత సంచలన వ్యాఖ్యలు
- కేసీఆర్ సభకు రాకపోవడం సరికాదన్న కవిత
- ఒక కూతురిగా తన రక్తం ఉడుకుతోందని వ్యాఖ్య
- హరీశ్ పైనా విమర్శలు చేసిన కవిత

వివరాలు 2లో..



## 'ఓడినప్పుడు ఈవీఎంల తప్పంటున్నవారు.. గెలిచినప్పుడు నోరు మెదపరే'

ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లోని ఎన్నికల ప్రక్రియను వేలెత్తి చూపడం సరికాదని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు హితవు పలికారు. ఓడితే ఈవీఎంల తప్పు అంటున్న కొంతమంది అదే ఈవీఎంల ద్వారా గెలిచినప్పుడు మాత్రం తప్పుబట్టడం లేదని వ్యాఖ్యానించారు. శుక్రవారం సింగపూర్‌లో 'శ్రీ సాంస్కృతిక కళాసారథి' సంస్థ నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కుటుంబంలో, సమాజంలో, దేశంలో ఐక్యత ఉన్నప్పుడే ప్రపంచం ప్రశాంతంగా ఉంటుందని పేర్కొన్నారు. గతంలో మనం ఐక్యంగా లేకపోవడం వల్లే చిన్నచిన్న దేశాలు కూడా వచ్చి, మనల్ని ఆక్రమించి సంపదను దోచుకెళ్లాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల వరకే ప్రత్యర్థులు, తర్వాత అందరం భారతీయులం అన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచించారు. భారత ఆర్థిక వ్యవస్థపై అవాంఛిత వ్యాఖ్యలు చేసే వారికి మన అభివృద్ధి ద్వారా ప్రధాని మోదీ తగిన సమాధానం చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్‌లో భారత హైకమిషనర్ శిల్పక్ అంబులే తదితరులు పాల్గొన్నారు.

# ఈ అసెంబ్లీ సమావేశాలు మొత్తానికి
# బహిష్కరిస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

వద్ద బైటాయించి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా మాట్లాడిన హరీశ్ రావు. ప్రభుత్వం బీఏసీలో తీసుకున్న నిర్ణయాలను కూడా తప్పుదోవ పట్టించేలా చేస్తుందన్నారు. అడ్డగోలుగా గంటన్నర సమయం ముఖ్యమంత్రి టైంపాస్ చేశారని చెప్పారు. స్పీకర్ , ముఖ్యమంత్రి వ్యాఖ్యలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. సభలో ముఖ్యమంత్రిని విమర్శించద్దంటే ఎలా అని ప్రశ్నించారు హరీశ్. రేపు (జనవరి 3)అసెంబ్లీని బహిష్కరించాలని బీఆర్ఎస్ నిర్ణయించిందన్నారు.

కాంగ్రెస్ ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కుతుందన్నారు హరీశ్ రావు. ప్రజా స్వామ్య విలువలకు విరుద్ధంగా శాసన సభ జరుగుతుందని..అందుకే తాము శాసన సభను బాయ్ కట్ చేశామన్నారు. అసలు మూసీ మూసీ ప్రక్షాళన మొదలు పెట్టిందే తామన్నారు హరీశ్ రావు. తాము మూసి ప్రక్షాణలకు అడ్డు చెప్పడం లేదన్నారు. ప్రతి రోజు కెసిఆర్ చావు కోరుకుంటున్న సీఎం.. స్ట్రీట్ రౌడీ లాగ ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు. సభలో అందరికి సమాన హక్కులు కల్పించాల్సిన స్పీకర్ ఏకపక్షంగా సభను నడుపుతున్నారని విమర్శించారు. == టాక్స్ పెట్టీ బిల్డర్స్ నుండి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు హరీశ్ రావు. హైదరాబాద్ లో ఏ బిల్డింగ్ కట్టాలన్నా కాంగ్రెస్ పార్టీ కి టాక్స్ కట్టాలన్నారు. మరో వైపు కృష్ణా,గోదావరి జలాలపై చర్చ సందర్భంగా సెషన్స్ ను బీఆర్ఎస్ బైకాట్ చేయడంపై విమర్శలు వస్తున్నాయి. నిజాలు బయటపడుతాయనే బీఆర్ఎస్ అసెంబ్లీ నుంచి బైకాట్ చేస్తుందని కాంగ్రెస్ కౌంటర్ ఇస్తోంది.

# కేసీఆర్ సభకు రాకపోతే
# బీఆర్ఎస్ పార్టీకి నష్టం

:తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాల సందర్భంగా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన కవిత, బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. "సభకు కేసీఆర్ రావడం తప్పనిసరి. ఆయన రాకపోతే బీఆర్ఎస్ పార్టీకి నష్టం జరుగుతుంది. కేసీఆర్ తప్పు చేయకపోతే సభకు రావాలి. సభకు రాకుండా పిల్ల కాకుల గురించి మాట్లాడుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దు. ఒక కూతురిగా నా రక్తం ఉడుకుతోంది" అని కవిత చెప్పారు.

పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పక్కన పెట్టిన కేసీఆర్ ను ఉరి తీయాలన్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై స్పందిస్తూ... కేసీఆర్ ను ఒకసారి ఉరి తీయాలంటే రేవంత్ రెడ్డిని 10 సార్లు ఉరితీయాలని అన్నారు. సొంత జిల్లా మహబూబ్ నగర్ కు రేవంత్ ఎన్ని ప్రాజెక్టులు తెచ్చారని ప్రశ్నించారు.

ఇదే సమయంలో హరీశ్ రావుపై మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయనకు ప్యాకేజీలు తీసుకోవడం తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. కేసీఆర్ సభకు రాకపోతే అన్నీ హరీశ్ చూసుకోవడం సరికాదని... కేసీఆర్ సభకు రావాలని వ్యాఖ్యానించారు.

# మావోల హిట్‌లిస్ట్‌లో తెలంగాణ కాంగ్రెస్ నేత..
# వదిలిపెట్టబోమని హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

పేర్కొంది. గతంలో తాము క్షమాభిక్ష పెట్టిన సదరు నాయకుడే కొండవాయి మార్గంలో కారును ఏర్పాటు చేసి మావోయిస్టులను ఆంధ్ర ప్రాంతానికి తరలించారని, అక్కడ వారిని శత్రువులకు చిక్కేలా చేశారని వివరించారు. ఈ వ్యవహారానికి సంబంధించిన వాయిస్ రికార్డులు, పక్కా ఆధారాలు తమ వద్ద ఉన్నాయని పార్టీ స్పష్టం చేసింది.పార్టీని మోసం చేసిన వారిని వదిలిపెట్టబోమని ఈ సందర్భంగా మావోయిస్టులు హెచ్చరించారు. ఇటీవల పార్టీకి ద్రోహం చేసిన ఒక కాంట్రాక్టర్‌ను ఇప్పటికే అంతమొందించామని గుర్తు చేస్తూ, తమ నిఘాలో మరికొంత మంది కాంట్రాక్టర్లు ఉన్నారని లేఖలో హెచ్చరించారు. వైద్యం కోసం వెళ్లిన అగ్రనేతలను శత్రువులకు పట్టించడం వెనుక భారీ కుట్ర జరిగిందని మావోయిస్టు పార్టీ ఈ లేఖ ద్వారా నొక్కి చెప్పింది.

# గాలి జనార్ధన్ రెడ్డిపై కేసు నమోదు



కర్ణాటకలోని బళ్లారిలో బ్యానర్లు కట్టే విషయంలో ఎమ్మెల్యే గాలి జనార్ధనరెడ్డి వర్గానికి, కాంగ్రెస్ ఎమ్మెల్యే భరత్ రెడ్డి వర్గానికి మధ్య చోటు చేసుకున్న ఘర్షణలో ఒకరు మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో గాలి జనార్ధన్ రెడ్డి, ఆయన సోదరుడు సోమశేఖర్ రెడ్డి, ఆయన సన్నిహితుడు, మాజీ మంత్రి శ్రీరాములు సహా పది మందిపై బ్రూస్ పేట పోలీసులు కేసు నమోదు చేశారు. భరత్ రెడ్డి అనుచరుడు శేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసులు నమోదయ్యాయి. రాళ్లు, కొడవళ్లు, కర్రలు, సోడా బాటిల్స్ తో తమపై దాడి చేశారని భరత్ వర్గం ఆరోపించింది. మరోవైపు, ఈ ఘటనలో ఒక వర్గంపై మరో వర్గం దాడికి పాల్పడింది. ఇద్దరి గన్ మెన్లు గాల్లోకి కాల్పులు జరిపారు. ఒక గన్ మెన్ నుంచి తుపాకీని లాక్కున్న సతీశ్ రెడ్డి గాలి జనార్ధన్ రెడ్డిపై కాల్పులకు దిగారు. అయితే, జనార్ధన్ రెడ్డి త్రుటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ఇదే సమయంలో ఇరు వర్గాలు కాల్పులకు దిగాయి. ఈ క్రమంలో భరత్ రెడ్డి వర్గానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ మృతి చెందాడు. ఈ ఘటనలో సతీశ్ రెడ్డికి బుల్లెట్ గాయమయింది. దీంతో, ఆయనను చికిత్స నిమిత్తం బెంగళూరుకు తరలించారు. ప్రస్తుతం బళ్లారిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారీగా పోలీసులు మోహరించారు. ఈ ఘటనపై గాలి జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ... తనపై కాల్పులు జరిపిన బుల్లెట్ ను మీడియాకు చూపించారు. వాల్మీకి విగ్రహం ఏర్పాటు పేరుతో భరత్ రెడ్డి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. వారికి భయపడే ప్రసక్తే లేదని అన్నారు.

# డేటా సెంటర్లకు అతిపెద్ద ముప్పు ఆన్-డివైజ్ ఏఐ: పర్‌ప్లెక్సిటీ సీఈవో

గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, ఓపెన్‌ఏఐ, పర్‌ప్లెక్సిటీ వంటి అగ్రగామి టెక్ సంస్థలు డేటా సెంటర్లలో భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. విశ్లేషకుల అంచనా ప్రకారం ఈ దశాబ్దం చివరి నాటికి మొత్తం పెట్టుబడులు దాదాపు 1 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటాయి. ఈ నేపథ్యంలో పర్‌ప్లెక్సిటీ సీఈవో అరవింద్ శ్రీనివాస్ కీలక వ్యాఖ్యలు చేశారు.రాబోయే రోజుల్లో ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు వంటి పరికరాలు అంతర్గత కృత్రిమ మేధస్సు (ఏఐ)తోనే వస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఆన్-డివైజ్ ఏఐ మోడల్స్ వల్ల డేటా సెంటర్లకు అతిపెద్ద ముప్పు వాటిల్లుతుందని ఆయన హెచ్చరించారు. పరికరాల్లోనే ఏఐ ఆధారిత చిప్‌లను అమర్చడం ద్వారా కేంద్రీకృత డేటా సెంటర్ల నుంచి ఏఐ సేవలను వినియోగించాల్సిన అవసరం ఉండకపోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆన్-డివైజ్ ఏఐ మోడల్స్ వినియోగదారులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని, ఏఐ మోడల్ వారి పరికరం లోనే ఉండటం వల్ల వారి వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా పనిచేస్తుందని ఆయన తెలిపారు.




# మెక్సికోలో భూకంపం

-మొదటిపేజీ తరువాయి

ఈ భూకంపం సంభవించగా, భూకంప కేంద్రం భూమికి సుమారు 10 కిలోమీటర్ల (6.21 మైళ్లు) లోతులో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.పసిఫిక్ తీరప్రాంతంలోని ప్రముఖ రిసార్ట్ నగరం అకాపుల్కో సమీపంలో ఉన్న గెరెరో రాష్ట్రంలోని శాన్ మార్కోస్ పట్టణం వద్ద భూకంప కేంద్రం ఉన్నట్లు జీఎఫ్‌జడ్ పేర్కొంది. తీవ్ర ప్రకంపనలతో ప్రజలు భయాందోళనకు గురై ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. కొన్ని ప్రాంతాల్లో భారీ భవనాలు కుదుపునకు లోనయ్యాయి.భూకంపం నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తమైంది. ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక యంత్రాంగం సహాయక చర్యలు చేపట్టింది. నష్టం వివరాలను అంచనా వేసేందుకు అధికారులు రంగంలోకి దిగారు.ఈ ఘటనపై మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ స్పందించారు. గెరెరో రాష్ట్ర గవర్నర్‌తో మాట్లాడినట్లు ఆమె 'ఎక్స్' వేదికగా తెలిపారు. రాజధాని మెక్సికో సిటీలో ఎలాంటి నష్టం జరగలేదని ఆమె పేర్కొన్నారు.కాగా, నిన్న ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతున్న సమయంలోనే భూ ప్రకంపనలు సంభవించాయి. అయినప్పటికీ ఆమె ఏమాత్రం ఆందోళన చెందకుండా ప్రశాంతంగా వ్యవహరిస్తూ, మీడియా ప్రతినిధులను సురక్షిత ప్రదేశానికి తరలించారు.

# చేతులు కట్టుకుని కూర్చోం..
# ప్రతిస్పందన భయంకరంగా ఉంటది

-మొదటిపేజీ తరువాయి

ఇరాన్ భద్రతపై దాడి జరిగితే ప్రతి స్పందన భయంకరంగా ఉంటుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరాన్ భద్రత అనేది ఒక రెడ్ లైన్.. దానిపై దాడి చేయడం సాహసం అని పేర్కొన్నారు. ట్రంప్ సాహసపూరిత చర్యల్లో నిమగ్నమై ఉన్నారని.. అమెరికన్లు వారి సైనికులను జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరించారు. ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్, గాజా వరకు అమెరికా రెస్క్యూ రికార్డు ఇరానియన్లకు బాగా తెలుసని ఎద్దేవా చేశారు.

**ట్రంప్ ఏమన్నారంటే..?**

ఇరాన్‌లో ద్రవ్యోల్బణం పెరిగిపోవడం, కరెన్సీ విలువ పడిపోవడంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఆందోళనలను అయతుల్లా ఖమేనీ ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోంది. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చాడు.

నిరసనకారులపై బలప్రయోగం చేయవద్దని ఇరాన్‌ను హెచ్చరించారు. శాంతియుత నిరసనకారులను కాల్చి చంపితే చూస్తూ ఊరుకోమని.. వాళ్లకు అమెరికా అండగా నిలుస్తోందని చెప్పారు. నిరసనకారులను చంపితే యుద్ధం చేసేందుకు అమెరికా సిద్ధంగా ఉందని సంచలన వార్నింగ్ ఇచ్చారు.

## కొండగట్టు ఆంజనేయ క్షేత్రానికి
# నేడు పవన్ కల్యాణ్

-మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలతోనూ భేటీఈ కార్యక్రమం తర్వాత పవన్‌కల్యాణ్ తెలంగాణ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో కొడిమ్యాల సమీపంలోని బృందావనం రిసార్ట్‌లో భేటీ కానున్నారు. ఇటీవల తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో జనసేన మద్దతుతో గెలిచిన సర్పంచులు, వార్డు సభ్యులతోనూ సమావేశమవుతారు.

## తెలంగాణ, ఏపీ జలవివాదాలపై కొత్త కమిటీ

-మొదటిపేజీ తరువాయి

మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షతన 2025 జూలై 16న ఢిల్లీలో ఏపీ, తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో నిర్వహించిన సమావేశంలో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కమిటీలో కేంద్ర జలశక్తి శాఖతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల అధికారులు, సాంకేతిక నిపుణులను నియమించాలని సూచించారు. ఏపీ, తెలంగాణ మధ్య ఇటీవల తీవ్ర వివాదస్పదమైన పోలవరం-,బనకచర్ల ప్రాజెక్టుతో పాటు ఇతర వివాదాల పరిష్కారానికి ఈ కమిటీ కృషి చేయనుంది.

# రీ సర్వేలో దేశంలోనే ఏపీ మొదటిస్థానం

-మొదటిపేజీ తరువాయి

ఆయన పాల్గొన్నారు. 'ఒకప్పుడు చైన్ ద్వారా భూమిని కొలిచేవారు. ప్రస్తుతం డ్రోన్, రోవర్ల ద్వారా కచ్చితంగా కొలిచి హద్దులు నిర్ణయిస్తున్నారు. ఇందులో ఏపీ ముందుండడంతో కేంద్రం రాష్ట్రానికి రూ.400 కోట్ల ప్రోత్సాహకాన్ని ఇచ్చింది. పాసుపుస్తకాలపై జగన్ బొమ్మ చూసి చాలామంది బాధపడ్డారు. అందుకే సీఎం చంద్రబాబు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందిస్తున్నారు' అని తెలిపారు. కార్యక్రమంలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

**6700 గ్రామాల్లో రీసర్వే పూర్తి**

సర్వే సెటిల్‌మెంట్, ల్యాండ్ రికార్డ్స్ డైరెక్టర్ ఆర్.కూర్మనాథ్ మాట్లాడుతూ 'గతంలో చేపట్టిన రీ సర్వేలో తప్పిదాలతో సమస్యలు రావడంతో రెవెన్యూ సభలు నిర్వహించాం. మొత్తంగా 7.50 లక్షల అర్జీలు వచ్చాయి. రీసర్వేలోని తప్పిదాలను సరిచేస్తూ జాయింట్ ఎల్పీఎం, నంబర్లలో తప్పులు లేకుండా రాజముద్రతో నిజమైన హక్కుదారుకు వారి పేరుతో పాసుపుస్తకాలను ఇస్తున్నాం. రాష్ట్రంలో 6,700 గ్రామాల్లో రీసర్వే చేశాం' అని తెలిపారు.

# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న విద్యాసంస్థల యాజమాన్యాలు.

- ఫిట్నెస్ లేని కారణంగానే ఈ ఆక్సిడెంట్ జరిగింది.
- విద్యార్థుల వైద్యం మొత్తం కాలేజ్ యాజమాన్యమే బాధ్యత వహించాలి.
- ఈ ఘటనపై సమగ్ర విచారణ చేసే కారుకులపై , కాలేజీపై చర్యలు తీసుకోవాలి.
- పి డి ఎస్ యు, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐఎస్ యు, డిఎస్ఎఫ్ఐ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీల డిమాండ్



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**మణుగూరు నుంచి పాల్వంచ వెళ్తున్న కేఎల్ఆర్ ప్రైవేట్ విద్యాసంస్థ బస్సు మొండికుంట సమీపంలో ప్రమాదానికి గురైందనీ ప్రమాదంలో సుమారు 60 మంది గాయపడ్డారనీ ఒకరి పరిస్థితి తీవ్ర విషమంగా ఉందనీ గాయపడ్డ విద్యార్థులను భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పొందుతున్నారనీ, భవిష్యత్తులో వారికి మెరుగైన వైద్యం అందించడం కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని విద్యార్థి, యువజన సంఘాల జిల్లా కార్యదర్శులు అన్నారు. ఈ సందర్భంగా గాయపడిన విద్యార్థులను ఆసుపత్రిలో పరామర్శించిన జిల్లా కార్యదర్శులు మునిగేలా శివ ప్రశాంత్, అభిమన్యు, కాళంగి హరిక్రిష్ణ ,అజిత్, ప్రణయ్, విజయ్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ

విద్యార్థులు, విద్యార్థినిలు మణుగూరు పరిసర ప్రాంతాల నుండి ఎంతో ఆశతో చదువుకోవాలని విద్యార్థులు ప్రతిరోజు బస్సులో ప్రయాణం చేస్తున్నారని శుక్రవారం ప్రమాదానికి గురికావడం చాలా బాధాకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఫిట్నెస్ లేని బస్సుల్ని గుర్తించకపోవడమే ఈ ఘటన కు కారణమని విద్యార్థులు ఆరోపణ చేస్తున్నారని ఆక్సిడెంట్ సమయంలో స్టీరింగ్ కూడా తిరగలేదని ఓ విద్యార్థి చెప్తున్నారు అని వారన్నారు. బస్సులోనే ఇంజనీరింగ్ విద్యార్థులు 60 మంది ఉండగా ఒకరి పరిస్థితి విషమంగా ఉందని వారికి మెరుగైన వైద్యం అందించాలనీ కాలేజ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మిగతా విద్యార్థుల వైద్యం కూడా కాలేజ్ యాజమాన్యమే భరించాలని వారన్నారు. ఈ ఘటన పై సమగ్ర విచారణ చేయాలని బస్సు యాక్సిడెంట్ కి కారణాలు ఏమిటో విద్యార్థులకు తల్లిదండ్రులకు సమాధానం చెప్పాలని పోలీస్ వారు విచారణ చేసి కారుకుల పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అన్ని కళాశాలల బస్సులను ఫిట్నెస్ను మరోసారి పరిశీలించాలని, పరీక్షల వేల విద్యార్థుల పరిమితికి మించి బస్సులలో ప్రయాణం చేయించే బస్సులను సీజ్ చేయాలని విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడితే ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఇలాంటి ఘటనలు పునరావతమైతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాగకృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు రవీందర్ అఖిల్ ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు భూపేందర్ తదితరులు పాల్గొన్నారు...

# పశువుల షెడ్లను పరిశీలించిన డిఆర్ డిఓ



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని మండలం లో ఇటీవల మంజూరు అయిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద (ఈజీఎస్) షెడ్స్ నిర్మాణ పనులను శుక్రవారం నాడు మండల కేంద్రంలో ఖమ్మం జిల్లా డీఆర్డీఓ సన్యాసయ్య పరిశీలించారు.పశువుల షేడ్స్ నిర్మాణం కోసం ఎంపిక చేసిన జాబితా ప్రకారం లబ్ది దారులతో మాట్లాడి తొరతి గతిన షెడ్ల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు.నిర్మాణ పనులను పూర్తి చేసిన షెడ్లకు వెంటనే నిధులు వారి కథలో జమ చేయాలని అధికారుల్ని ఆదేశించారు.డీఆర్డీఓ వెంట ఎంపీడీఓ చుంచు శ్రీనివాసరావు,మండల కేంద్ర సర్పంచ్ కిలారు మనోహర్ బాబు,ఏపీఎం పుల్లారావు,టీఏ రాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు,ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ వేణు,టీడీపీ జానిమియా తదితరులు పాల్గొన్నారు.

# తోటకూరి మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ సంతాపం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన తోటకూరి కోటయ్య మృతి పట్ల బిఆర్ఎస్ పార్టీ నాయకులు తోటకూరి కోటయ్య కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలోబిఆర్ఎస్ పార్టీ నాయకులు వంకాయలపాటి లచ్చయ్య,వంకాయలపాటిసత్యనారాయణ ,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుఅంబటి శాంతయ్య,సామినేనిబాబురావు ,కొల్లిబాబు,అంబటివెంకటి, అంబటిసైదేశ్వరరావు,అంబటిసత్యం,వంకాయలపాటిశివ,కొరకోప్పులవీరబాబు ,కాసానిబుచ్చిబాబు ,నెల్లూరి రమేష్, బైరు లక్ష్మణ్,గ్రామ పెద్దలు మండేపూడిమదన్ ,కనేటి నాగేశ్వరావు జల్ల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ ఎస్ ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం....




**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి** :ప్రభుత్వ జూనియర్ కళాశాల నాగులవంచ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఏడు రోజుల ప్రత్యేక శీతాకాల శిబిరం తిరుమలాపురం లో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ నవీన్ బాబు ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ ఖమ్మం జిల్లా డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తిరుమలపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ సేవ పథకం 1969ప్రారంభమైందని తాను కూడా గతంలో నాగలవంచ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ గా పని చేశానని. విద్యార్థులు సమాజసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. అదే విధంగా కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ బాబు మాట్లాడుతూ చదువుతోపాటు సామాజిక దృక్పథం కూడా ఉండాలని అందరితో ఒంటరిగా ఉండకూడదని సమాజంలోనే ఉండాలని వివరించారు.
జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీ కె .రవి బాబు మాట్లాడుతూ
విద్యార్థులు మంచి ఫలితాలతో పాటు కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని, ఈ వారం రోజుల శిబిరంలో గ్రామస్తులందరితో కలిసి వారి సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని సామాజిక సర్వే ద్వారా ఒక నివేదికను మండల అధికారులకు అందించాలని పిలుపునిచ్చారు,
కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా విద్యార్థులలో మార్పు రావాలని వారు సమాజంతో మమేకం అవ్వాలని అవ్వాలని ఏడు రోజుల శిబిరాన్ని గ్రామస్తులందరితో కలిసి సామాజిక అంశాలు బాల్య వివాహాలు డ్రగ్స్, మూఢనమ్మకాలు ,వంటి వాటిపై గ్రామస్తులకు అవగాహన కల్పించాలని వివరించారు.
జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థుల్లో మార్పు కలగాలని సేవా దృక్పథం పెంపొందించాలని పిలుపునిచ్చారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్
జి మల్లయ్య మాట్లాడుతూ జాతీయ సేవా పథకం అనేది దేశస్థాయిలో విద్యార్థులను సమాజంలో భాగస్వాములుగా చేసే ఒక జాతీయ సంస్థ అని విద్యార్థులు కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని చదువుతోపాటు సామాజిక అంశాల్లో కూడా ముందుండాలని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమలపురం ఉపసర్పంచ్ జి .నాగమణి. పంచాయతీ సెక్రెటరీ జి. ఉమారాణి . ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .స్వాతి గారు. కళాశాల అధ్యాపకులు వరప్రసాద్, అల్లూ విజయ్ ,వెంకట్ రెడ్డి ,రాంబాబు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, వీరాంజనేయులు, ఐలేశ్వర వేణుగోపాల్ సాయి పద్మావతి సూరారెడ్డి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమానికి ఏబీ బర్ధన్ సేవలు చిరస్మరణీయం

- ప్రజల కోసం అంకితభావంతో పోరాడిన నేత ఏపీ బర్ధన్...
- బర్ధన్ ఆశయాలను ముందుకు తీసుకెలదాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ జిల్లా కార్యాలయంలో ఘనంగా బర్ధన్ వర్ధంతి



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**కమ్యూనిస్టు ఉద్యమానికి, ప్రజలకు అందించిన సేవలు చిరస్మరణీయమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ఏ బి బర్ధన్ పదో వర్ధంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత బర్ధన్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ సాబిర్ పాషా గారు మాట్లాడుతూ, ఏపీ బర్ధన్ తన జీవితమంతా కార్మికులు, రైతులు, పేద ప్రజల హక్కుల కోసం అంకితభావంతో పోరాడారని, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడి, ప్రజా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మహానేతగా బర్ధన్ చరిత్రలో నిలిచారని అన్నారు. పార్లమెంటరీ వ్యవస్థలోనూ, ఉద్యమ రంగంలోనూ కమ్యూనిస్టు విలువలను కాపాడుతూ ముందుకు నడిపించిన నేత అని పేర్కొన్నారు. మతోన్మాద, కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటికీ ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. బర్ధన్ బాటలో నడుస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టుపై ఉందని అన్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లో ఆయన ఆశయాలు మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన అవసం ఉందని, పార్టీ శ్రేణులు ప్రజల మధ్యకు వెళ్లి ఉద్యమాలను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా నాయకులు జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, మాతంగి లింగయ్య, మల్లయ్య, ధనలక్ష్మి, షాహీన్ తదితరులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్‌టిఎఫ్ డైరీ ఆవిష్కరణ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**భద్రాచలం మండల కమిటీ ఆధ్వర్యంలో 2026 సంవత్సరాని కి సంబంధించిన టీఎస్ యుటిఎఫ్ టిఎఫ్ డైరీని మండల విద్యాశాఖ అధికారి తోటపల్లి రమ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, డైరీతో పాటు ఉపాధ్యాయులకు అందించిన 'అధ్యాపక దర్శిని' ఉపాధ్యాయులకు సమగ్ర మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు దీనిని శ్రద్ధగా అధ్యయనం చేసి, విద్యా వ్యవస్థ అభివృద్ధికి మరింత సేవలందించాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి విజయకుమార్ పాల్గొని మాట్లాడుతూ, 2026 సంవత్సరం పోరాటాల సంవత్సరం గా టీఎస్ యుటిఎఫ్ భావిస్తుందని, రాబోవు కాలంలో సర్వీస్ నిబంధనలు రూపొందించాలని, ఈ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, ఆమోదయోగ్యమైన పిఆర్సి ప్రకటించాలని, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు బెనిఫిట్స్ మంజూరు చేయాలని, బకాయి బడ్డ డిఏలను వెంటనే ప్రకటించాలని తదితర ఉపాధ్యాయుల సమస్యల పోరాట కార్యక్రమాలు పెద్ద ఎత్తున టీఎస్ యుటిఎఫ్ నిర్వహించనున్నదని, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు. వృత్తి నైపుణ్యాలను పెంపొందించడంలో ఇలాంటి డైరీలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సీనియర్ ఉపాధ్యాయులు రాజా శ్రీనివాస్, మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, సాంస్కృతిక కార్యదర్శి పూసం భారతి పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు. అలాగే ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ఇంచార్జ్ పూర్ణతో పాటు ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రజిని, సుజాత, పరిణిత, మమత, అమీనాభి, రమాదేవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని డైరీ ఆవిష్కరణ ను విజయవంతం చేశారు.

# సిపిఐ వందేళ్ల ఉత్సవసభకు ఉప్పెనలా కదలిరావాలి



- 18న ఖమ్మంలో జరగనున్న సభ ప్రజాఉద్యమాలను మరింత ప్రేరణ
- ప్రతిగడప నుంచి సిపిఐ శతాబ్ది ఉత్సావాలను తరలి రావాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- ఖమ్మం బహిరంగసభ ప్రచార గోడప్రతులను విడుదల చేసిన నాయకులు...

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,**సిపిఐ శతవసంతాల ముగింపు వేడుకలను పురస్కరించుకొని ఈ నెల 18న జరగనున్న భారీ బహిరంగ సభకు జిల్లా ప్రజలు ఉప్పెనలా కదలిరావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో శుక్రవారం వేడుకలకు సంబందించిన ప్రచార గోడ ప్రతులను ప్రదర్శించి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ వందేళ్ల ఉత్చవ సభను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని, ఐదు లక్షల మందితో ప్రజా ప్రదర్శన, కళా ప్రదర్శనలు నిర్వహిస్తున్నామన్నారు. జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు నాయకత్వం ఈ సభలో పాల్గొంటారని తెలిపారు. బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు ఈ నెల 3 నుంచి 7 వరకు జిల్లా వ్యాపితంగా ప్రచారజాతా చేపట్టబోతున్నట్లు తెలిపారు. సిపిఐ జాతీయ నాయకులు, పార్టీ కంట్రోల్ కమిషన్ కేంద్ర చైర్మన్ డాక్టర్ కె నారాయణ ప్రచారజాతాను చర్లలో ప్రారంభిస్తారని, 7న సుజాతనగర్లో జరిగే జత ముగింపు సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నారని తెలిపారు. సిపిఐ వందేళ్ల చరిత్ర ప్రజల పోరాటాలతో ముడిపడి ఉందని, కార్మికులు, రైతులు, పేదల హక్కుల కోసం సాగిన ఉద్యమాలే పార్టీకి అసలైన బలం అని పేర్కొన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా సిపిఐ ఉద్యమం మరింత బలపడేందుకు వందేళ్ల ఉత్సావాలు దోహదపడతాయన్నారు. జనవరి 18న ఖమ్మంలో జరగనున్న బహిరంగ సభ చారిత్రకంగా నిలవనుందని, సభకు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. వందేళ్ల ఉత్సవాలు కేవలం వేడుకలు కాకుండా భవిష్యత్ పోరాటాలకు దిశానిర్దేశం కావాలని అన్నారు. ప్రతి కమ్యూనిస్టు కార్యకర్త ఈ సభను జయప్రదం చేయాల్సిన బాధ్యత వహించాలని సూచించారు. సిపిఐ వందేళ్ల ఉత్సవాలు ప్రజా ఉద్యమాలకు నూతన ఉత్సాహం నింపుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి వీరాస్వామి, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, ధర్మరాజు, రాములు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, ధనలక్ష్మి, షాహీన్ మాతంగి లింగయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పురుషోత్తపట్నం గ్రామంలో ఘనంగా భద్రాద్రి రామయ్య కు రాపత్తు సేవ...

**సీ కే న్యూస్ ఏటపాక ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 02,**దక్షిణాయోధ్య ప్రముఖ పుణ్యక్షేత్రం తెలంగాణ రాష్ట్రం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , రంపచోడవరం జిల్లా, ఎటపాక మండలం, పురుషోత్తపట్నం గ్రామంలో సీతారామ చంద్ర స్వామివారిని మంగళ వాయిద్యాల తో, కోలాటాల బృందంతో రంగవల్లికల మధ్య స్వామివారిని గొప్ప ఊరేగింపుగా తీసుకువచ్చి పురుషోత్తపట్నం గ్రామంలోని రామాలయంలో ఘనంగా రాపత్తు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా చిన్నపిల్లలచే కూచిపూడి, కథాకేళి భరతనాట్యం, కోలాటం నిర్వహించడం జరిగింది. భక్తులు గ్రామస్తులు అందరూ కలిసి 200 మందికి పైగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి రాపత్తు సేవను తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కుందూరు రామిరెడ్డి, అర్తిమల్ల రామచంద్రరావు, ఆకుల శ్రీనివాస్, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, విజ్జిగిరి రవితేజ, పుట్టి శ్రీనివాస్, వేమిరెడ్డి శ్రీనివాస రెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసరావు, సారెడ్డి ఏడుకొండలు రెడ్డి, అన్నెం జై చంద్ర రెడ్డి, పుట్టి వెంకటయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు...



## వాజేడు హైస్కూల్ లో విద్యార్థులకు ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీలు




సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్ : వాజేడు నాగారంలో ఇంగ్లీషు భాషా టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా)ఆధ్వర్యంలో మండల స్థాయి ఆంగ్ల ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించనైనది.

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు,ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల విభాగంలో సీనియర్స్ మరియు జూనియర్స్ కేటగిరీలో పోటీలు ఒలంపియాడ్ రాత పరీక్ష,ఉపన్యాస పోటీలు నిర్వహించగా మండలం నుండి 8 మంది విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు.

ప్రభుత్వ పాఠశాలల విభాగంలో సీనియర్స్ కేటగిరీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆర్.లోకేష్,సిహెచ్.మహేష్,జూనియర్స్ కేటగిరీలో ఎ.బిల్వనాథ్, ఎన్.నిశిత,ఆశ్రమ ఉన్నత పాఠశాలల విభాగంలో సీనియర్ కేటగిరీలో మరియు జూనియర్ కేటగిరీలో పెద్ద గొల్లగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు బి.జ్యోత్స్న,
బి. లక్ష్మి వినిత,టి.జాహ్నవి, యు.అక్షర మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.పోటీలలో జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోయం ఆనందరావు అభినందించారు.ఈ కార్యక్రమంలో పోరిక స్వరూప్ సింగ్,ఆంగ్ల ఉపాధ్యాయులు చల్లగురుగుల మల్లయ్య, బుచ్చిబాబు,నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా భద్రాచలలో సీటు బెల్ట్ అవగాహన కార్యక్రమం నిర్వహణ...




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలను పురస్కరించుకుని, భద్రాచలలో రవాణా శాఖ ఆధ్వర్యంలో సీటు బెల్ట్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వాహనదారులకు సీటు బెల్ట్ ధరిస్తే వారి భద్రత పెరుగుతుంది, ప్రమాదాల బారిన పడకుండా ఎంతో విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని అవగాహన కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరు విధిగా సీటు బెల్ట్, హెల్మెట్ ఉపయోగించాలి అని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకట పుల్లయ్య సూచించారు. కార్యక్రమం లో భాగంగా సీటు బెల్ట్ ధరించి వాహనాలు నడుపుతున్న వారికి గులాబీ పూలను అందించి ప్రోత్సహించారు. రవాణా శాఖ సిబ్బంది, స్థానిక అధికారులు, వాహనదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని సీటు బెల్ట్ మరియు హెల్మెట్ ఉపయోగించాలన్న అవగాహన పొందారు.

## నవ తెలంగాణ నూతన క్యాలెండర్ ను (2026)

**ఆవిష్కరించిన . ఎమ్మార్వో బాబ్జి ప్రసాద్ &ఎస్సై వీరేందర్**



సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి. ఈ కార్యక్రమంలో చింతకాని మండల వైద్య అధికారి డాక్టర్ అల్తాఫ్ ఎంపీడీవో శ్రీనివాసరావు చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు కోదుమూరు సర్పంచ్ భయ్యా నాగరాణి టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మంకెన రమేష్ సిపిఎం సీనియర్ నాయకులు నన్నె కృష్ణమూర్తి యజ్ఞ నారాయణ డివైఎఫ్ఐ భయ్యా బాలాజీ తదితర మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.

# టెట్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి..

**అభ్యర్థులకు పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్...**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,జిల్లాలో నిర్వహించనున్న ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) అభ్యర్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న కీలక పరీక్షలుగా, పకడ్బందీగా, పారదర్శకంగా, ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఈ పరీక్షలు కంప్యూటర్ ఆధారిత విధానంలో నిర్వహించబడతాయి కాబట్టి, అన్ని కేంద్రాల్లో కంప్యూటర్లు, సాంకేతిక సదుపాయాలు, ఇంటర్నెట్ కనెక్టివిటీ, పవర్ బ్యాకప్ మొదలైన ఏర్పాట్లు పూర్తిగా సిద్ధం చేయబడ్డాయి అని, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రతి కేంద్రంలో టెక్నికల్ సిబ్బందిను నియమించామని కలెక్టర్ తెలిపారు.

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గంటన్నర ముందుగానే పరీక్షా కేంద్రాల వద్దకు చేరుకోవాలని, పరీక్ష సమయానికి పది నిమిషాలు ముందుగా గేట్లు మూసివేయబడతాయని అనంతరం ఎవరిని అనుమతించబోరని స్పష్టం చేశారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డు (ఫోటో ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, ఓటర్ ఐడి మొదలైనవి) తీసుకురావాలి అని నిషితంగా పరిశీలించిన అనంతమే పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచ్లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పూర్తిగా నిషేధించబడ్డాయని, అభ్యర్థులు తమ వెంట తీసుకువచ్చే వ్యక్తిగత సామాగ్రికి తాము పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు ఆన్లైన్ పరీక్ష విధానాన్ని ముందుగానే తెలుసుకోవాలి మరియు పరీక్ష ప్రారంభానికి ముందు సిబ్బంది ప్రశ్నాపత్రం విధానం, సమాధానాలు నమోదు చేసే పద్ధతిని వివరించనున్నారు. పరీక్ష సమయంలో అధికారుల సూచనలను పాటిస్తూ ప్రశాంతంగా పరీక్ష రాయాలని కలెక్టర్ కోరారు.

పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ సమయాలు ఉదయం సెషన్కి 7.30 గంటల నుండి 8.50 గంటల వరకు, మధ్యాహ్నం సెషన్కి 12.30 నుండి 1.50 గంటల వరకు ఉంటాయి మరియు ఉదయం సెషన్ అభ్యర్థులను 11.30 గంటలకు, మధ్యాహ్నం సెషన్ అభ్యర్థులను 4.30 గంటలకు మాత్రమే పరీక్ష పూర్తయిన తర్వాత బయటకు పంపుతారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే గుర్తించుకోవాలని, పరీక్ష పూర్తయ్యే వరకు ఎవరికీ బయటకు వెళ్ళడానికి అనుమతి ఉండదని జిల్లా కలెక్టర్ తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు

- యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2.నూతన సంవత్సర సందర్భంగా ప్రజా భవన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారిని మరియు రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని మరియు భువనగిరి శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్

నీళ్లు – నిజాలపై ప్రజా భవన్ లో సాగునీటి పారుదల శాఖ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కు హాజరయ్యాను

తెలంగాణ సాగునీటి రంగానికి ఉమ్మడి రాష్ట్ర చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కంటేడ కల్వకుంట్ల చంద్రశేఖరరావు, హరీష్ రావులు చేసిన అన్యాయం తీవ్రమైనది అన్న విషయం 2014 – 23 ఇరిగేషన్ రికార్డులను పరిశీలిస్తే అర్థమవుతోంది.

జూరాల వద్ద నిర్మించాల్సిన పాలమూరు – రంగారెడ్డి పథకాన్ని శ్రీశైలం బ్యాక్ వాటర్ కు మార్చడం కేసీఆర్ చేసిన చారిత్రక తప్పిదం.

కృష్ణా జలాల్లో ఉమ్మడి ఏపీకి కేటాయించిన 811 టీఎంసీలలో రాష్ట్ర విభజన తర్వాత పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు
79 శాతం వాటా డిమాండ్ చేయాల్సిన కేసీఆర్ ప్రభుత్వం కేవలం 299 టీఎంసీలకు ఒప్పుకుని సంతకాలు చేయడం దక్షిణ తెలంగాణ పాలిట మరణశాసనంగా మారింది.

పాలమూరు – రంగారెడ్డి స్థలాన్ని జూరాల నుండి శ్రీశైలంకు కేసీఆర్ మార్చడం ద్వారా కృష్ణా జలాల్లో ఏపీ రోజుకు 13.37 టీఎంసీలకు పైగా తరలించుకునే వీలు దక్కింది. అదే సమయంలో తెలంగాణ మాత్రం 0.25 టీఎంసీలకు మించి వాడుకోలేని దుస్థితికి కేసీఆర్ తప్పుడు నిర్ణయాలే కారణం.

జూరాలను కాదని శ్రీశైలం వద్ద నీళ్లు తీసుకోవాలని ప్రతిపాదించడం వల్ల మూడు స్టేజ్ లు ఐదు స్టేజ్ లకు, 22 పంపులు 37 పంపులకు, 32 వేల కోట్ల రూపాయల అంచనా వ్యయండ 84 వేల కోట్ల రూపాయలకు కి పెరిగింది. ఈ పాపం కేసీఆర్ ది కాదా!

పాలమూరు రంగారెడ్డి కేవలం తాగునీళ్ల ప్రాజెక్ట్ అని చెప్పి కేసీఆర్ ప్రభుత్వం 7.15 టీఎంసీ లకు అనుమతి తీసుకొచ్చింది. ఇలా అనుమతి తేవడం వెనుక రాష్ట్ర ప్రయోజనాలను ఫణంగా పెట్టిడ పంపులు, లిఫ్ట్ కాంట్రాక్టర్ల బిల్లులకు ప్రాధాన్యత ఇచ్చారు.

పరివాహక ప్రాంతం ఆధారం గా తెలంగాణ కు 79 శాతం, ఏపీ కి 21 శాతం వాటా ఇవ్వాలని మేము వాదిస్తున్నాం. కేసీఆర్ చేసిన తప్పిదాలను సరిచేసే ప్రయత్నం చేస్తున్నాం.

మా విధానంలో లోపం ఉండి, దాన్ని సరి చేసుకోవాల్సిన అవసరం ఉంటే ఆ విషయం కేసీఆర్ సభకు వచ్చి చెప్పాలి.

అంతిమంగా తెలంగాణ జల హక్కులను కాపాడటమే మాకు అత్యంత ప్రాధాన్యం.. అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు తెలియజేశారు..

అదేవిధంగా దక్షిణ తెలంగాణ ప్రజలకు,రైతులకు గత పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసినటువంటి అన్యాయాన్ని మోసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని ,అదేవిధంగా అన్ని ప్రజా చర్చా సభ వేదికల పైన చర్చించాలని ఎమ్మెల్యేలకు, ఎంపీలకు, ఎమ్మెల్సీలకు, కార్పొరేషన్ చైర్మన్లకు, ఫ్రంట్అల్ ఆర్గనైజేషన్ అధ్యక్షులకు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, డిసిసి అధ్యక్షులకు తెలియజేశారు..

## కార్యాలయాలలో ఉద్యోగులకు మెరుగైన వసతులు ఏర్పాటు చేయాలి..

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రభుత్వ కార్యాలయాల మరమ్మత్తులు, సౌకర్యాలపై ప్రతిపాదనలు సమర్పించాలి
- పర్యాటకుల సౌకర్యార్థం హరిత హోటల్ నిర్మాణానికి అనువైన స్థలం సేకరించాలి
- జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితులపై క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జనవరి – 03: ప్రజా సేవలలో నాణ్యత పెంచే దిశగా ప్రభుత్వ కార్యాలయ మరమ్మత్తులు, మౌళిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రంలో ఉన్న వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం సందర్శించారు. బస్ డిపో రోడ్లోని డిఆర్డిఎ భవనం, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ కార్యాలయం, బాల రక్షా భవనం, గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్తో పాటు పలు ప్రభుత్వ శాఖల కార్యాలయాలను అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి కలెక్టర్ ప్రస్తుత పరిస్థితులను సమగ్రంగా పరిశీలించారు.

కార్యాలయాల్లో ఉద్యోగులు, సిబ్బందితో కలెక్టర్ నేరుగా మాట్లాడి మౌళిక వసతులు, పని వాతావరణం, సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ భవనాల స్థితిగతులు, మరమ్మత్తుల అవసరం, విద్యుత్, నీటి సౌకర్యాలు, పారిశుధ్యం, ఫర్నిచర్ వంటి అంశాలపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే ప్రభుత్వ ఉద్యోగులు, సిబ్బందికి కార్యాలయంలో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయ భవనాల మరమ్మత్తులు, అవసరమైన మౌళిక వసతుల కల్పనపై శాఖల వారీగా సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి తక్షణమే సమర్పించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

గిరిజన భవనం, ఆర్ అండ్ బీ గెస్ట్ హౌజ్ల ప్రస్తుత పరిస్థితులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్, అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టి భవనాలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలంటే ఉద్యోగులకు అనుకూలమైన కార్యాలయ వాతావరణం ఎంతో అవసరమని కలెక్టర్ అన్నారు.

అనంతరం జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకుల సౌకర్యార్థం మెరుగైన విడిది, భోజనం, వసతి కోసం నూతనంగా నిర్మించనున్న హరిత హోటల్ కు అనువైన ప్రదేశం, కావాలసిన స్థలం సేకరణకు ఖమ్మం కేంద్రంలో ఎన్ఎస్పీ క్యాంప్ తో పాటు పలు ప్రాంతాల ప్రభుత్వ భూములను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. భవిష్యత్తు అవసరాలను దృష్టి పెట్టుకొని ప్రజలకు అనుగుణంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, సర్వేయర్లు నాగేశ్వరరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన ఏమైంది...?

**ఆర్భాటం తప్ప ఆచరణలో ఏది.**
**ఎండి జహంగీర్**
**సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు.**

సీ కే న్యూస్ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 2 : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం.

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటించిన మూసీ ప్రక్షాళన ఏమైందో సమాధానం చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు

శుక్రవారం రోజున వలిగొండ మండల కేంద్రంలోని సిపిఎం మండల కార్యాలయంలో కూర శ్రీనివాస్ అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జహంగీర్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళన చేసి జిల్లాలో 8 మండలాల్లో 10 లక్షల ఎకరాలతో పాటు ఈ ప్రాంత ప్రజలకు విషపు నీటి నుండి విముక్తి కల్పిస్తామని ముఖ్యమంత్రి గారు గొప్ప మాటలు చెప్పిన అవి ఆర్భాటానికి తప్ప ఆచరణకు నోచుకోకపోవడం లేదని ఆయన అన్నారు జిల్లాలో మూసీ విషపు నీటికి ప్రత్యామ్నాయంగా అవకాశం ఉన్న బస్వాపురం ప్రాజెక్టు పనులను పూర్తి చేసి తాగు,సాగునీరు అందించడానికి అవకాశం ఉందని ప్రభుత్వ మాత్రం గత రెండు సంవత్సరాలుగా కేవలం 500 కోట్లు కేటాయించడానికి ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు

భువనగిరి శాసనసభ్యులు కుటుంబం అనిల్ కుమార్ రెడ్డి గారు అసెంబ్లీలో బస్వాపురం ప్రాజెక్టు కోసం ప్రస్తావిస్తూ 100 కోట్లు కేటాయించాలని కోరినప్పటికీ ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం చెల్లించడానికి 210 కోట్లు కేటాయించాల్సి ఉందని 100 కోట్లతో ఏ రకంగా పరిహారాన్ని అందిస్తారన్నారు ప్రభుత్వం ఇప్పటికైనా చిత్తశుద్ధితో 500 కోట్లను కేటాయించి పనులను పూర్తి చేసి మూసీ కాలుష్యం నుండి విముక్తి కల్పించేందుకు బస్వాపురం ప్రాజెక్టును నింపి ప్రజలకు సాగునీటి అందించాలని డిమాండ్ చేశారు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మూసీ ప్రక్షాళనతోపాటు బస్వాపురం ప్రాజెక్టు నిధుల కేటాయింపు పై స్పష్టత నివ్వాలని డిమాండ్ చేశారు

ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా చెబుతున్న మాటలకు చేస్తున్న పనులకు ఎక్కడ పొంతన లేకుండా ఉన్నదని వెంటనే నిధుల కేటాయింపు పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సిపిఎం భవిష్యత్తు కార్యాచరణ ను ప్రకటిస్తుందని ప్రజాభవన్ ముట్టడిని నిర్వహిస్తామని హెచ్చరించారు అదేవిధంగా సహకార సంఘాల కు ఎన్నికలను నిర్వహించాలని నామినేటెడ్ చేసుకొని తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తే రైతుల నుండి తీవ్రమైన వ్యతిరేకత వస్తుందని రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఎన్నికలను నిర్వహించకుండా ప్రభుత్వం చేస్తున్న అనాలోచిత నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని అదేవిధంగా సహకార సంఘాల సొసైటీల చైర్మన్ ల ఎంపికలో రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేశారు

ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, మొగిలిపాక గోపాల్, దుబ్బ లింగం, కవిడే సురేష్, బూడిద మనమ్మ తదితరులు పాల్గొన్నారు



# మండల ఉపసర్పంచ్ ల ఫోరం, అధ్యక్షులుగా, రఫీఉపాధ్యక్షులుగా సత్యగౌడ్



**జనవరి 02 (సీ కే న్యూస్) చేగుంట :**
చేగుంట / చేగుంట మండల ఉపసర్పంచ్ గా ఉన్న వివిధ గ్రామాలకు చెందిన ఉప సర్పంచ్ లు, శుక్రవారం నాడు చేగుంట ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా చేగుంట పట్టణ గ్రామ ఉపసర్పంచ్, రఫి ని అధికారికంగా మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా రఫీ ఉపాధ్యక్షులుగా ర్యాపాకుల సత్య గౌడ్ ను, ఎన్నుకోవడం జరిగింది. మండల పరిధిలోనీ కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ తరపున గెలిచిన ఉపసర్పంచులు అంత కలిసి ఎన్నుకోవడం జరిగింది. వీరితో పాటు మండల, ప్రధాన కార్యదర్శి గా చౌదరి శ్రీనివాస్, కోశాధికారి, సిద్దిరాములు, ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో చేగుంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు వడ్ల నవీన్ ,చందాయిపేట్ ఉపసర్పంచ్ పబ్బ నగేష్ గుప్తా, వివిధ గ్రామాలకు చెందిన ఉప సర్పంచ్ లు, రవీందర్ రెడ్డి, మద్దూరి రాజు, బోల ప్రశాంత్, మొగులయ్యా, గడ్డం జ్యోతి, ఉప్పు స్వామి,సునీత, శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్రుగు సతీష్, మహేష్ రమేష్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన సంవత్సర పిలుపుకు స్పందనగా వచ్చిన విద్యా సామగ్రి పంపిణీ



**సికె న్యూస్ ప్రతినిధి:**పర్యావరణ హితమైన వేడుకలను ప్రోత్సహించే దిశగా, నూతన సంవత్సర సందర్భంగా ఖమ్మం జిల్లా అనుదీప్ దూరిశెట్టి , ఐ ఏ ఎస్ మిఠాయిలు మరియు బహుమతులకు బదులుగా పుస్తకాలు, పెన్లు, పెన్సిళ్లు వంటి విద్యా సామగ్రిని తీసుకురావాలని ప్రజలకు ఇచ్చిన పిలుపును అనుసరించి, జిల్లా అటవీ శాఖాధికారి శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్ (డిఎఫ్ ఓ, ఖమ్మం) కూడా అటవీ శాఖ అధికారులు, సిబ్బంది మరియు ప్రజలకు ఇదే సందేశంతో వినమ్రంగా పిలుపునిచ్చిన విషయం విదితమే.
“విద్యే సమాజ అభివృద్ధికి పునాది. మీ చిన్న సహకారం ఒక విద్యార్థి భవిష్యత్తుకు వెలుగుదారి” అనే సందేశంతో ఇచ్చిన ఈ పిలుపుకు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.
ఈ పిలుపుకు అనుగుణంగా నిన్న సాయంత్రం వరకు సేకరించబడిన పుస్తకాలు మరియు ఇతర విద్యా సామగ్రిని, సామాజిక సేవా కార్యక్రమాల భాగంగా ఖమ్మం జిల్లా, మామిళ్లగూడెంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (జిపిఎస్, మామిళ్ల గూడెం)లో విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో భద్రాద్రి సర్కిల్‌కు చెందిన గౌరవ డా. భీమా నాయక్, ఐ ఎఫ్ ఎస్ (చీఫ్ కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ సీసీఎఫ్), డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ (డి ఎఫ్ ఓ) శ్రీ సిద్ధార్థ విక్రమ్ సింగ్, ఐ ఎఫ్ ఎస్ మరియు ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ ( ఎఫ్ డి ఓ) శ్రీమతి మంజుల పాల్గొన్నారు.
ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కె. పద్మజ మరియు మండల విద్యాధికారి శ్రీమతి శైలజా లక్ష్మి కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి అటవీ శాఖ చేపడుతున్న ఈ విధమైన కార్యక్రమాలు అభినందనీయమని వారు పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందడంతో పాటు, సమాజంలో పర్యావరణ అవగాహన మరియు విద్య ప్రాధాన్యత మరింత బలోపేతం అవుతుందని అధికారులు ఈ సందర్భంగా తెలిపారు.

# ఫారెస్ట్.. డెవలప్మెంట్ చైర్మన్ ...పొదెం వీరయ్య పుట్టినరోజు వారి నివాసం లో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

- జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగీలాల్ నాయక్



**సి కే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ చైర్మన్ పొదెం వీరయ్య జన్మదిన శభాకాంక్షలు జూలూరుపాడు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మంగిలాల్ నాయక్ తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్కె నాయుడు, కిసాన్ అనిల్ నాయక్, శ్రీను నాయక్, ఉసికల వెంకటేశ్వర్లు వీరభద్రం రవిచంద్ర మరియు సర్పంచ్ లు కుర్సా రమేష్, తాటి అరుణ్ గార్లు , తదితరుల పాల్గొన్నారు .

# ప్రతి రైతుకు యూరియా అందేలా పటిష్ట చర్యలు...

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రైతులు అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దు
- అందుబాటులో 13 వేల 180 మెట్రిక్ టన్నుల స్టాక్, ఆందోళన అవసరం లేదు
- కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను పోలీస్ కమీషనర్ తో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి కొణిజెర్ల, జనవరి- 3:**సాగు చేస్తున్న ప్రతి రైతుకు యూరియా అందేలా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకున్నదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.
జిల్లా కలెక్టర్, కొణిజెర్ల మండలం కొణిజెర్ల, గోపవరం సహకార పరపతి సంఘం కార్యాలయం నందు ఏర్పాటు చేసిన యూరియా కేంద్రంలో కొనుగోలు ప్రక్రియను ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో యూరియా కొనుగోలు కేంద్రాలను పరిశీలిస్తూ యూరియా గురించి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు భరోసా అందిస్తున్నామని తెలిపారు.
జిల్లాలో ప్రస్తుతం మొత్తం 13 వేల 180 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని కలెక్టర్ తెలిపారు. మార్క్ ఫెడ్ వద్ద 8822 మెట్రిక్ టన్నులు, ప్యాక్స్ వద్ద 917 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ డీలర్స్ వద్ద 944 మెట్రిక్ టన్నులు, గతంలో మన దగ్గర ఉన్న స్టాక్ 2495 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.
మొక్కజొన్న పండించే ప్రాంతాలలో యూరియా వాడకం అధికంగా ఉంటుంది గనుక అవి అధికంగా సాగు చేసే కొణిజెర్ల, చింతకాని, బోనకల్, ముదిగొండ మండలాల్లో అధికంగా యూరియా సేల్ పాయింట్స్ ఏర్పాటుకు చేశామని, ప్రతి 2000 ఎకరాల సాగు విస్తీర్ణానికి ఒక యూరియా సేల్ పాయింట్ ఉండే విధంగా చర్యలు చేపట్టామని, కొణిజెర్ల మండలంలో ఉన్న 7 సేల్ పాయింట్స్ కు అదనంగా మరో 9 సేల్ పాయింట్ లు ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.
యూరియా కోసం రైతులు ఏ సమయంలో రావాలో వారికి ముందస్తుగానే సమాచారం అందిస్తూ కూపన్లు కూడా జారీ చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అవసరమైన మేర యూరియా అందుబాటు లో ఉందని తెలిపారు.
రైతులు, అధికారులకు సహకరిస్తూ వారు సూచించిన సమయంలో వచ్చి యూరియా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ తెలిపారు. ఒకే రైతు అతని సాగు విస్తీర్ణానికి అవసరమైన దానికంటే అధికంగా యూరియా తీసుకుని వెళ్లకుండా చూడాలని కలెక్టర్ తెలిపారు. రైతులు తమ అవసరాల కోసం మాత్రమే యూరియా తీసుకొని వెళ్లాలని, అధికంగా యూరియా వాడకం వల్ల పంట సైతం దెబ్బ తింటుందని తెలిపారు.
భవిష్యత్తులో యూరియా దొరుకుతుందో లేదో అనే అనుమానంతో ప్రస్తుతం అధికంగా కొనుగోలు చేసి స్టోర్ చేసుకుంటే యూరియా యొక్క నాణ్యత దెబ్బ తిని పంట నష్టం వచ్చే అవకాశం ఉందని, రైతులు ఎవరు ప్రస్తుత అవసరానికి మించి యూరియా కొనుగోలు చేయవద్దని రైతులకు కలెక్టర్ సూచించారు.
ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి. పుల్లయ్య, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ఏ డి ఏ కరుణశ్రీ, మండల వ్యవసాయ అధికారి బాలాజీ, కొనిజర్ల మండల తహసీల్దార్ అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సిఐ శ్రీలక్ష్మి ఎస్ఐ రవి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు..



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాతిరామ్ నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం జూలూరుపాడు పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి ని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి మరియు తదితరులు నాయకులు పాల్గొన్నారు

# కుషాయిగూడ డిపోలోజాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు



**సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్ :**కుషాయిగూడ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు ఘనంగా ప్రారంభించబడినవి.
కుషాయిగూడ ట్రాఫిక్ ఎస్ఐ మధు మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజారావణ లో ముఖ్య భూమిక నిర్వహిస్తోందని, ప్రయాణికుల సంక్షేమన్ని దృష్టి లో ఉంచుకొని మంచి సేవలు చేస్తున్నారని. ప్రమాదాలు ‘0 ‘కావాలి అని ఆకాంక్షించెరు. డ్రైవింగ్ చేసే పనిపై పూర్తి శ్రద్ధ ఉంటే ప్రమాద రహిత డ్రైవర్లుగా గుర్తింపును పొందుతారన్నారు. బస్సును నడిపేటప్పుడు బస్సు బే లోనే ఆపాలన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ ను దాటేయాలని ఆత్రుతతో చాలామంది ప్రమాదాలకు గురవుతున్నారని చెప్పారు.
కుషాయిగూడ ట్రాఫిక్ ఏ ఎస్ఐ నర్సింలు మాట్లాడుతూ మనం, మన కుటుంబ సభ్యులు క్షేమంగా రోడ్డుపై వెళ్లేవారు సురక్షితంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ విధులను కర్తవ్య దిక్షతో నిర్వర్తించాలని సూచించారు. కుషాయిగూడ డిపో మేనేజర్ మాట్లాడుతూ మానవ తప్పిదం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని ఎదురుగా వచ్చే వాహనాలను చూసుకుంటూ ప్రమాదాలు నివారించుకున్నట్లు చూసుకో ఎదురుగా వాహనాలను చూసుకొని సేఫ్ డ్రైవింగ్ తో పాటు అంటే రక్షణాత్మకంగా డ్రైవింగ్ చేయాలి. మన సంస్థకు ప్రయాణికులకు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుస్తున్నారని ఎటువంటి ప్రమాదాలు లేకుండా గమ్యస్థానం చేరుతున్నారని ప్రయాణికులు సురక్షితంగా చేరుకుంటున్నారు డ్రైవింగ్ చేస్తున్న సమయంలో పాదాచారులను ద్విచక్ర వాహనాలు చూసుకుంటూ డ్రైవింగ్ చేయడమే ముఖ్యమన్నారు. రేస్ డ్రైవింగ్ చేస్తూ వేగాన్ని కంట్రోల్ చేస్తూ మద్యపానాలు తీసుకోకుండా డ్రైవింగ్ చేయాలని తెలిపారు
ఈ కార్యక్రమం పాల్గొన్నవారు డిపో మేనేజర్ వేణుగోపాల్, కుషాయిగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఎస్సై జి మధు, ఏ ఎస్ ఐ నర్సింలు, అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, అసిస్టెంట్ ఇంజనీర్ మెకానికల్ వ్యాసు, ట్రాఫిక్ కానిస్టేబుల్ ఈ. జనార్ధన్, ఎలేందర్ రెడ్డి, కండక్టర్లు డ్రైవర్లు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రం లో స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసిన సర్పంచ్ చాపల మడుగు వీరబాబు.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**చింతకాని సెక్టార్ పరిధిలోని తిరుమలాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో చదువుతున్న పిల్లలుకు తెలంగాణ ప్రభుత్వం స్కూల్ యూనిఫామ్ పిల్లలకు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలోని సేవలను వినియోగించవలసిందిగా గర్భిణీలు, బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు సూచించినారు. తదనంతరం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి సాలవతో సత్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ కోఆర్డినేటర్ఈసం నారాయణ చీూా డిస్టిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్రీనివాస్ నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ ప్రాథమిక కొన్నిత పాఠశాల హెచ్ఎం స్వాతి గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఉమారాణి గ్రామ ఉపసర్పంచ్ గోగుల నాగమణి, వార్డు సభ్యులు మధు, విజయ,కళావతి,గోగుల నరసింహారావు, గోదాప్రసాద్, అంగన్వాడి కేంద్రం టీచర్ నాగసీతారత్నం, అంగన్వాడి సహాయకురాలు గోగుల అంజమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సన్న బియ్యం ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుంది.....

గాంధీనగర్ గ్రామసర్పంచ్ ఓర్సు వీరభద్రం



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :**గాంధీనగర్ గ్రామంలో అందరికీ ఇందిరమ్మ అభయ హస్తం అందరికీ ఆహార భద్రత కల్పించే ఉద్దేశంతో సన్న బియ్యం ప్రజా ప్రభుత్వం తోనే సాధ్యం అవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు పౌరసరఫరాల శాఖ మాత్యులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి సారధ్యంలో ప్రజలకు రేషన్ తీసుకుని వెళ్ళుటకు ఇందిరమ్మ అభయ హస్తం సంచులను గ్రామ సర్పంచ్ ఓర్సు వీరభద్రం , మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగినది ఈకార్యక్రమమూలో గ్రామ ఉప సర్పంచ్ వంగూరి రమేష్ 7వ వార్డు మెంబర్ కనపర్తి వెంకట్రావు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కూరపాటి రామ్మోహన్ రాజు రేషన్ డీలర్ శ్రీమతి మర్రి శ్రావణి , గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## ఆదివాసులకు అండగా జిపిఆర్ ఫౌండేషన్

- జెపిఆర్ ఫౌండేషన్“ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీలి
- జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఇడుపుల రాజు



**సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండలం వారంతా దట్టమైన అటవీ ప్రాంతంలో నివసించే ఆదివాసులు, తీవ్రమైన చలితో ఆదివాసి గూడాల జనం ఇబ్బందులు పడుతున్నారని తెలిసి జెపిఆర్ ఫౌండేషన్ చలించింది. తమ వంతు సహాయంగా ఆయా ఆదివాసి గూడాల వృద్ధులకు, కుటుంబాలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టి ఆదర్శంగా నిలిచింది. చంద్రుగుండా మండలంలోని , మద్దుకూరు గ్రామపంచాయతీ లోని రెండు ఆదివాసీ గూడెం లలో చలి తీవ్రత ఎక్కువ ఉందని తెలియడంతో శనివారం జె పి ఆర్ ఫౌండేషన్ తరపున సేవా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఎప్పుడో ఇడుపుల రాజు హాజరై అన్ని ఆదివాసి కుటుంబాలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీతాకాలంలో చలి తీవ్రత నుండి రక్షించటానికి ఆదివాసీలకు దుప్పట్లు పంపిణీ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేశామని , మరియు ఆదివాసీ కుటుంబాల లోని చదువుకుంటున్నటువంటి విద్యార్థుల తో విద్య అవకాశాలు, ఆదివాసీలకు ఉన్నటువంటి ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆరోగ్య అవగాహన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో దామెర్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ప్రభుత్వంలో మార్పు మొదలైంది





మత్తేపల్లి పందిళ్ళపల్లి బీటీ రోడ్డు నేడు ప్రారంభం : ప్రజా సంకల్పానికి గెలుపు

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో గ్రామ సభలో భట్టి విక్రమార్క గారు ఇచ్చిన హామీ
కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ రోడ్డు తప్పకుండా నిర్మిస్తాం" అన్న మాట..
నేడు కాగితంపై కాదు నేల మీద కనిపిస్తోంది.
మత్తేపల్లి నుండి పందిళ్ళపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణండ

ఇది ఒక రహదారి మాత్రమే కాదు 50 సంవత్సరాలుగా ప్రజలు పడుతున్న ఇబ్బందులపై సాధించిన ప్రజా విజయగాథ.
మత్తేపల్లి నుండి పందిళ్ళపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారులి రూ. 8 కోట్ల 50 లక్షల నిధులను కేటాయించడం అభివృద్ధి పాలనకు నిదర్శనం.
50 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలు అభివృద్ధికి దూరంగా నెట్టివేయబడ్డారు. ఏళ్ల తరబడి ఈ మార్గం ప్రజలకు శాపంగా మారింది. రైతులు పంటను తరలించాలంటే ఇబ్బందులు, కూలీలు ఉపాధి కోసం నడవాలంటే ప్రమాదాలు, వర్షాకాలంలో మోకాళ్ల లోతు బురద, వేసవిలో ధూళి మబ్బులు.
రైతులు తమ పంటలను భుజాన మోసుకొని, వర్షం వస్తే నరకయాతనగా మారిన ఈ మార్గం ప్రజల సహనానికి, నిరీక్షణకు నిదర్శనంగా నిలిచింది.
అయినా ఈ రహదారి కోసం ప్రజలు ఆశను కోల్పోలేదు మార్పు కోసం ఎదురుచూశారు, ఆ మార్పు ప్రజలు కళ్లారా చూడగలుగుతున్నారు..
ఈ మార్పుకు బీజం గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో పడింది.
గ్రామ సభలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే ఈ రోడ్డు నిర్మాణం తప్పనిసరిగా చేపడతామని ఇచ్చిన హామీ నేడు అమలులోకి వచ్చింది. పందిళ్ళపల్లి గ్రామంలో జరిగిన సభలో శ్రీమతి నందిని భట్టి విక్రమార్క మల్లు గారు ఈ రహదారి నిర్మాణంపై ఇచ్చిన హామీ కూడా నేడు కార్యరూపం దాల్చింది. మాటలతో కాదు, పనులతో రాజకీయాన్ని నిర్వచించే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది స్పష్టమైన సాక్ష్యం.
అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల అవసరాలను ప్రాధాన్యతగా తీసుకొని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యకు పరిష్కారం చూపిన ఈ నిర్ణయం ప్రజా పాలన అంటే ఇదే అని చాటి చెప్పుతోంది.
ఈ రహదారి నిర్మాణం గ్రామాల మధ్య దూరాన్ని మాత్రమే కాదు, పాలకులుప్రజల మధ్య ఉన్న విశ్వాసాన్ని పెంచుతుంది. రైతులకు మార్కెట్లకు చేరువ, రైతు కూలీలకు భద్రతాయుత ప్రయాణం, గ్రామాలకు అభివృద్ధి దారి ఈ రోడ్డుతో తెరుచుకుంటోంది.
నేడు ఈ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టబడిన సందర్భంగా ప్రజలు, రైతులు, కూలీలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
ఇది ఒక నిర్మాణం కాదు ప్రజల సంకల్పానికి, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న నాయకత్వానికి నిలువెత్తు సాక్ష్యం.
ఇట్టి బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు కి, ఈ రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చొరవ, నిరంతర కృషి చేసిన నందిని భట్టి విక్రమార్క కి, అలాగే సహకరించిన మత్తేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.
నిరంతరం పర్యవేక్షిస్తూ, అవసరమైన సూచనలు అందిస్తూ రోడ్డు నిర్మాణం నాణ్యంగా, సక్రమంగా పూర్తి కావడానికి సహకరిస్తున్న పంచాయతీరాజ్ శాఖ అధికారులు ఎస్.ఈ వెంకట రెడ్డి కి, డి.ఈ కేవీకే శ్రీనివాస్ కి,ఏ.ఈ రోహిత్ కి, ఇట్టి రోడ్డును సర్వే చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన మాజీ డి.ఈ కోటేశ్వరరావు కి, గ్రామ అభివృద్ధికి అందించిన అమూల్య సహకారానికి గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.

# ప్రతి రైతు మొహంలో ఆనందం కనిపించాలి.





- రైతులకు ఇబ్బందులు లేకుండా సమస్యను పరిష్కరించండి.
- పుట్టపర్తి నియోజవర్గం లో ఎక్కడా రెవిన్యూ సమస్యలు ఉండకూడదు.
- రైతును రాజు చేయాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయం.
- పుట్టపర్తి నియోజవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి.

**ఆమడగూరు, సి కే న్యూస్ జనవరి 02:** ప్రతి రైతు మోహాల్లో ఆనందం కనిపించేలా ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. ఆమడగూరు మండలం చీకరేవుల వాండ్లపల్లి లో రీ సర్వేలో భాగంగా రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన రైతులకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. ఆస్తి విషయాల్లో కొన్ని కుటుంబాల మధ్య బంధాలు తగ్గిపోయి కుటుంబానికి పూర్తిగా దూరమైపోతున్నాయని ఎమ్మెల్యే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటినీ పూర్తిగా అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులకు మాత్రమే ఉందన్నారు. రాష్ట్రం లోని రెవెన్యూ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని గుర్తు చేశారు. ఇలాంటి తరుణంలో పుట్టపర్తి నియోజకవర్గంలో ఎక్కడా రెవెన్యూ సమస్యలు లేకుండా చేయాలని అందుకు రెవిన్యూ అధికారులు ఎంతో చిత్తశుద్ధితో పారదర్శకంగా రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతును రాజు చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారు. ఎవరి ఆస్తి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం పూర్తి భద్రత కల్పిస్తూ ప్రభుత్వ రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకం రైతులకు అందిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ప్రతి రైతు పాస్ పుస్తకాల్లో జగన్ ఫోటోను ముద్రించి ప్రజల ఆస్తులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేశారని విమర్శించారు. జగన్ పాలనలో ల్యాండ్ టైటిల్ యాక్టు తీసుకొచ్చి ఆస్తులకు భద్రత లేకుండా చేసే ప్రయత్నం చేయడంతో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఈ విషయాన్ని అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు తీవ్రంగా వ్యతిరేకించినప్పటికీ జగన్ ప్రభుత్వం అలాగే ముందుకు పోయిందన్నారు. టిడిపి అధికారం లోకి వచ్చిన వెంటనే జగన్ తీసుకొచ్చిన టైటిల్ యాక్ట్ ను రద్దు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అధికారం లోకి రాగానే రెండో సంతకంతో వాటిని రద్దు చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతులకు సంబంధించిన ఆస్తులు వారికే చెందే విధంగా ప్రభుత్వం నూతన పాస్ పుస్తకాల్లో ఎలాంటి ఫోటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్ర తో వీటిని మంజూరు చేస్తోందని పేర్కొన్నారు. ఎవరి భూమి వారికే హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం నిజమైన రైతులకు న్యాయం చేస్తుందని పేర్కొన్నారు. 2026 లో రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కావాలని నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆశిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. క్షేత్ర స్థాయిలో రెవిన్యూ అధికారులు రైతులను ఇబ్బంది పెట్టకుండా తక్షణం ఆ సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ రెవిన్యూ వివాదాలకు స్వస్తి పలకాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు త్వరలో రెవెన్యూ క్లినిక్ లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రీ సర్వేలో భాగంగా రైతులకు వారికి హక్కు కలిగిన భూములను ఇచ్చే విధంగా నూతన పట్టాదారు పాసు పుస్తకాలను మంజూరు చేస్తుందని తెలిపారు. ఎక్కడ చూసినా ఆస్తి సమస్యలే ఎక్కువగా ఉన్నాయని వాటికి రెవిన్యూ అధికారులు శాశ్వత పరిష్కారం ఇవ్వాలని కోరారు. అదేవిధంగా త్వరలోనే 22 ఏ లో ఉన్న భూములకు ప్రభుత్వం పరిష్కారం చూపుతుందని తెలిపారు. గతంలో జాయింట్ కలెక్టర్లకు 22 ఏ అధికారం ఉండేదని ప్రస్తుతం ఆర్డీఓ లకు ఈ అధికారం కల్పిస్తోందని తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ ఆస్తితగాదాలు రెవిన్యూ సమస్యలు లేకుండా చిత్తశుద్ధితో పని చేయాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా రైతులతో అర్జీలు స్వీకరించారు. అనంతరం నూతన పాస్ పుస్తకాలను రైతులకు వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆమడ గూరు సహకార సొసైటీ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, మండల ఇన్చార్జి తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్, రైతు సంఘం జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, కొత్తచెరువు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప, టిడిపి యువ నాయకులు శ్యాంబాబు, టిడిపి నాయకులు వెంకట రెడ్డి, ఎల్ఐసి నరసింహులు, రాజా రెడ్డి, వలిపి సోమశేఖర్, కుమార్ రెడ్డి, నాగేంద్ర రెడ్డి, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ బుక్కు పంపిణీ

**అచ్యుతాపురం, సి కే న్యూస్ జనవరి 02:** కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పట్టాదారిని పాస్ బుక్కు పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి శివబాపు నాయుడు అధ్యక్షతలో కూటమి ప్రభుత్వం నాయకులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ వీఆర్వో, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కర్రి భద్ర రాజులు. జనసేన నాయకులు శరగడం జగ్గారావు. బిజెపి నాయకులు కర్రి జోగి, మండల తెలుగుదేశం పార్టీ కార్యదర్శి మల్ల చిన్నబాబు, కర్రీ నాయుడు, గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.



## మెంతుల కృష్ణ మనవడు బారసాల కార్యక్రమంలో పాల్గొన్న

- జూలూరుపాడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంగిలాల్ నాయక్



**సీకే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావతాతిరాం నాయక్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ జూలూరుపాడు మండలం లో కాకర్ల గ్రామమునందు కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు కృష్ణయ్య మనవడు బారసాల కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారుఈకార్యక్రమంలో ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు ఆర్కె నాయుడు, రవిచంద్ర ,అనిల్ నాయక్ ,శ్రీను నాయక్ ,కిసాన్ నాయక్, ఉశికెల వెంకటేశ్వర్లు, వీరభద్రం ,సర్పంచ్ లు కొర్సా రమేష్, తాటి అరుణ్, తదితరులు పాల్గొన్నారు

## ప్రాణాలు తీస్తున్న ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్ యాప్స్

- కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎన్.బి.ఎం.ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ డిమాండ్




**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**ఆన్‌లైన్ గేమింగ్ బెట్టింగ్ యాప్స్ యువత ప్రాణాలకు ముప్పుగా మారుతున్నాయని, వీటిని వెంటనే అరికట్టాలని ఎన్ బీ ఎం ఐ మెడ్చల్‌మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు రవి రాజ్ రాథోడ్ ఆందోళన వ్యక్తం చేశారు. సులభంగా డబ్బు సంపాదించొచ్చన్న మాయలో పడిన యువత ఈ బెట్టింగ్ యాప్స్‌కు బానిసలై, ఆర్థికంగా నష్టపోవడంతో పాటు మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆయన అన్నారు.బెట్టింగ్ యాప్స్ కారణంగా అప్పుల పాలై, కుటుంబ కలహాలు, ఆత్మహత్యలు వంటి విషాద ఘటనలు చోటుచేసుకుంటున్నాయని రవి రాజ్ రాథోడ్ పేర్కొన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత ఈ యాప్స్ లక్ష్యంగా మారుతున్నారని, సోషల్ మీడియా ద్వారా ఆకర్షణీయమైన ప్రకటనలు చూపించి మోసం చేస్తున్నారని విమర్శించారు.
ఈ యాప్స్‌పై కఠిన చట్టాలు అమలు చేయాలని, అక్రమ బెట్టింగ్ నిర్వహించే సంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే బ్యాంకులు, డిజిటల్ పేమెంట్ గేట్వేలు ఇలాంటి యాప్స్‌కు సహకరించకుండా నియంత్రణలు విధించాలని సూచించారు.
తల్లిదండ్రులు తమ పిల్లలపై నిఘా పెట్టాలని, యువత ఈ మోసపూరిత బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండి తమ భవిష్యత్తును నాశనం చేసుకోకూడదని రవి రాజ్ రాథోడ్ పిలుపునిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, పోలీసు శాఖలు సమన్వయంతో వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు.

## భద్రాద్రి జిల్లాలో ఉన్న ప్రతి స్కూల్, కాలేజ్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలను చెక్ చేయాలి.

- రవాణా శాఖ అధికారులను ప్రశ్నిస్తున్న భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు...




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 02,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు నుంచి పాల్వంచ వైపు వెళ్తున్న కేఎల్ఆర్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాల బస్సు మొండిగుంట అటవీ ప్రాంతం చేరుకోగానే డ్రైవర్ నియంత్రణ కోల్పోయిన కారణంగా ఒక్కసారిగా బోల్తా పడింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సరిగ్గా డ్రైవింగ్ అలవాటు లేని డ్రైవర్లు, ఫిట్నెస్ లేని బస్సులను, సరైన ధ్రువ పాత్ర లేని వాటిని సీజ్ చేయాలని.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న ప్రతి స్కూల్ మరియు కాలేజ్ బస్సుల ఫిట్నెస్ తనిఖీలను చెక్ చేయాలి అని రవాణా శాఖ అధికారులను డిమాండ్ చేస్తున్న భద్రాచలం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టమ్మకంగా చేపట్టిన అంగన్వాడీ పిల్లలకు డ్రెస్ కోడ్ పంపిణి కార్యక్రమమును ప్రారంభించిన గ్రామ సర్పంచ్ ఆళ్ల మణి



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి :** చింతకాని మండలం సీతంపేట గ్రామం అంగన్వాడీ కేంద్రం లో నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు శు భాకాంక్షలు తెలియజేశారు
. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జాల రమేష్,వార్డ్ మెంబెర్ రాంప్రసాద్, సీనియర్ నాయకులు కాటమనేని పుల్లయ్య,చీ=× బయ్యన బాబు, వేగ్గలం పాండు రంగచారి, ఆవుల బాబు, ఆళ్ల అజయ్, బూర రామారావు మరియు అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కింగ్100లో కూలీ లుక్ లో నాగ్



అక్కినేని నాగేశ్వరరావు కొడుకుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన నాగార్జున ఆ తర్వాత తనదైన స్టైల్ లో ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. రొమాంటిక్ హీరోగా, ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా, యాక్షన్, మాస్, భక్తిరస చిత్రాలు మాత్రమే కాకుండా అన్ని రకాల జానర్లలోనూ నాగ్ తనదైన ముద్ర వేసి స్టార్ హీరోగా ఎదిగారు. అలాంటి నాగ్ ఇప్పుడు తన కెరీర్లో మైల్ స్టోన్ ఫిల్మ్ అయిన 100వ సినిమాతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

**100వ సినిమా కోసం నాగ్ స్పెషల్ కేర్**

వాస్తవానికి నా సామిరంగ సినిమా తర్వాత నాగ్ వెంటనే తన 100వ సినిమాను చేయాల్సింది కానీ 100వ ప్రాజెక్టు కాబట్టి కాస్త జాగ్రత్త తీసుకునే నేపథ్యంలో కాస్త ఆలస్యమైంది. అందుకని నాగ్ ఈ గ్యాప్ లో ఖాళీగా లేరు. ఈ గ్యాప్ లో నాగ్ వేరే హీరోల సినిమాల్లో కీలక పాత్ర చేయడం, విలన్ గా కనిపించడం, బిగ్ బాస్ లాంటివి చేస్తూ ఆడియన్స్ కు అందుబాటులోనే ఉన్నారు.

**కుబేర, కూలీ తో ఆకట్టుకున్న నాగ్**

రీసెంట్ గా కుబేర, కూలీ సినిమాల్లో నటించి తన యాక్టింగ్ తో అందరినీ మెప్పించిన నాగ్, తన 100వ సినిమా విషయంలో చాలా ప్లాన్డ్ గా ఉన్నారు. ఈ మైల్ స్టోన్ ఫిల్మ్ కు కోలీవుడ్ డైరెక్టర్ రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, ఈ మూవీ షూటింగ్ పై ఓ అప్డేట్ తెలుస్తోంది.

**కేరళలో కింగ్100**

కింగ్100 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ మూవీ నెక్స్ట్ షెడ్యూల్ కేరళలో ఉంటుందని సమాచారం. రీసెంట్ గా వచ్చిన కూలీ సినిమాలో నాగ్ ఎలాంటి హెయిర్ స్టైల్ తో అయితే కనిపించారో ఇప్పుడీ సినిమాలో కూడా అదే హెయిర్ స్టైల్ తో కనిపించనున్నారని తెలుస్తోంది. కాగా ఈ మూవీకి లాటరీ కింగ్ అనే టైటిల్ ను పరిశీలిస్తున్నారట. మరి ఈ సినిమా ఏ జానర్ లో రానుంది? మిగిలిన విషయాలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.



ఆంచల్ ముంజాల్ హాయిగా గళ్ల చొక్కా దుస్తులలో సంవత్సరాంతపు చలిని ఆస్వాదిస్తోంది



ప్రిషా రాజేష్ సింగ్ ఎరుపు రంగు చీరలో బీచ్ సైడ్ గ్లామర్ తో అదరగొట్టింది

## 2026 లో శ్రీవిష్ణు లైనప్ మామూలుగా లేదే!

యంగ్ హీరో శ్రీ విష్ణు -సింగిల్- తో ఈ ఏడాది మంచి విజయాన్నే అందుకున్నాడు. దీంతో వచ్చిన సక్సెస్ క్రేజ్ ను మళ్లీ పట్టాలు తప్పకుండా సెలక్టివ్ గా వెళ్తున్నాడు. తొందర పడి కొత్త కథలకు కమిట్ అవ్వడం లేదు. స్టోరీల విష యంలో ఆచితూచి అడుగులు వేస్తున్నాడు. ప్రస్తుతం -మృంత్యుంజయ- అనే థ్రిల్లర్ సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ కూడా క్లైమాక్స్ కు చేరుకుంది. పెండింగ్ షూటింగ్ సహా పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది ఆరంభంలోనే చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని సన్నాహాలు చేస్తున్నారు.

అలాగే -కామ్రేడ్ కళ్యాణ్- అనే మరో చిత్రంలోనూ నటిస్తున్నాడు. ఈ సినిమా షూటింగ్ కూడా చివరి దశకు చేరుకుంది. ఈ సినిమా కూడా వచ్చే ఏడాదే రిలీజ్ అవ్వనుంది. అలా కొత్త ఏడాదిలో శ్రీవిష్ణు రెండు బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో ప్రేక్షకుల్ని అలరించడం ఖాయం. అలాగే ఇంకొన్ని చిత్రాలు కూడా కమిట్ అయ్యాడు. ఆ సినిమాలు వచ్చే ఏడాది పట్టాలెక్కున్నాయి. -సామజవరగమన-తో హిట్ ఇచ్చిన రామ్ అబ్బరాజ్ తో మరోసారి కలిసి పని చేస్తున్నాడు. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇందులో హీరోయిన్ కోసం పేరున్న నటిని పరిశీలిస్తున్నారు.

ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించడం విశేషం. ఈ సినిమా షూటింగ్ మార్చిలో ప్రారంభం కానుందని తెలి సింది. ఇదీ -సామజవరగమన- తరహాలోనే ఉంటుందని సమాచారం. అలాగే సుమంత్ హీరోగా నటించిన -అనగనగ- చిత్రాన్ని తెరకకెక్కించిన సన్నీ సంజయ్ తో కూడా శ్రీ విష్ణు ఓ చిత్రానికి కమిట్ అయ్యాడు. స్టోరీ నచ్చ డంతో సింగిల్ సిట్టింగ్ లోనే ఒకే చేసాడు. సితార ఎంటర్టైన్మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తుంది. 2026 ద్వితీయార్థంలో సెట్స్ పైకి వెళ్లనుంది. అలాగే జీఏ2 బ్యానర్లో కూడా రెండవ సినిమాకు శ్రీవిష్ణు కమిట్ అయ్యాడు.సింగిల్ ను అదే సంస్థ నిర్మించి హిట్ కొట్టడంతో? మరో సినిమాకు లాక్ చేసింది. ఓ కొత్త దర్శకుడు చెప్పిన కథకు శ్రీ విష్ణు పచ్చజెండా ఊపాడు. ఈసినిమా కూడా 2026లోనే ప్రారంభమవుతుందని సమాచారం. అయితే దీనికి సంబంధించి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మొత్తానికి శ్రీవిష్ణు 2026 లో బ్యాక్ టూ బ్యాక్ రిలీజ్ లతో ప్రేక్షకుల్లో ఉండటం ఖాయం. కొత్త ఏడాదిలోకి మరికొన్ని గంటల్లో అడుగు పెట్టబోతున్న తరుణంలో శ్రీవిష్ణు అభిమానులకు ఈ అప్ డేట్ తో ఫుల్ ఖుషీ అవుతున్నారు.